నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
17 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# ప్లాస్టిక్ నిషేధం తూచ్..!



## ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కడా అమలు కాని ప్లాస్టిక్ నిషేధం

- ప్లాస్టిక్ మయంగా మారుతున్న పల్లెలు, పట్టణాలు, సిటీలు
- విందు, వినోదాల్లో విపరీతంగా ప్లాస్టిక్ వినియోగం
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ ప్రాణకోటికి సంకటంగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి.ఇందులో భాగంగా తిరిగి వాడుకునేందుకు పనికిరాని, ఒకేసారి వాడి పడేసే ప్లాస్టిక్ తో తయారు చేసిన పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు ఇలా 18 రకాలపై కేంద్రం నిషేధం విధించింది. ఈ నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అమలు చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అరికట్టే చర్యలు ప్రస్తుతం తనలకే పరిమితమయ్యాయి. రోజులు గడుస్తున్నా నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు పగలు, రాత్రి తేడా లేకుండా బహిరంగంగా జోరుగా సాగుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

### ప్లాస్టిక్ మయమైన పట్టణాలు, పల్లెలు, సిటీ..

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పల్లెలు, పట్టణాలు, సిటీలు ప్రస్తుతం ప్లాస్టిక్ మయమయ్యాయి. విచ్చలవిడిగా బహిరంగంగానే ప్లాస్టిక్ వినియోగం జరుగుతోంది. పల్లెల్లో మూడో వంతు, పట్టణాల్లో రెండో వంతులు, సిటీలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలలో మొదటి వంతుగా ప్లాస్టిక్ ఉంటోన్నదని తెలిసింది. ప్లాస్టిక్ వినియోగం పై పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్, సచివాలయాల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. దీంతో వ్యాపారులు యదేచ్ఛగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, కప్పులు, స్పూన్లు, స్ట్రాలు, గ్లాసులు, తదితర వాటిని వ్యాపారస్తులు వినియోగిస్తూనే ప్రత్యక్షంగా అధికారులు, పాలకులు చూస్తుండగానే విక్రయాలు జరుపుతున్నారు. పల్లెలు పట్టణాలు సిటీ తేడా లేకుండా

మిగతా 3లో..

# మొహమ్మద్ ప్రవక్త మార్గం ఆచరణీయం

**గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**మీలాద్ ఉన్ నబీ సందర్భంగా శాంతి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అల్లాకు ఇష్టమయిన చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ శాంతి ర్యాలీలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మధవి తెలిపారు.సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మొహిద్దిన్ పాలెం లోని దర్గా వద్ద నుండి ప్రారంభమయిన శాంతి ర్యాలిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు.అనంతరం ఆర్టీసీ కాలనీ నందు గల కడప దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... మానవాళిని శాంతి మార్గంలో నడిపించటానికి ఎనలేని కృషి చేసి,మానవుడు జీవితం ఎలా గడపాలో నేర్పిన మహెూన్నతుడు ముహమ్మద్ ప్రవక్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహమ్మద్ ప్రవక్త యొక్క జన్మదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిస్తారని, జననం ప్రపంచ శాంతికి ప్రతిక అని, మహమ్మద్ ప్రవక్త మక్కాలో పుట్టినప్పుడు అక్కడ మహిళలను హీనంగా చూసేవారని, ప్రపంచంలో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించి వారి అభ్యున్నతికి ఆయన నిల్చాడని, తల్లి యొక్క పాదముల కింద స్వర్గం ఉన్నదని ప్రజలకు ఉపదేశించి వారినీ సన్మార్గంలో నడిపాడని తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు నగర ప్రజలకు,ముస్లిం సోదర,సోదరీమణులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. నల్ల చెరువు మెయిన్ రోడ్డు ముస్లిం మదరసా నందు వ్యాపార సముదాయాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు.

**అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది:** అన్ని దానాలలో కెల్లా అన్న దానం చాలా గొప్పది అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి

మిగతా 3లో..



## మూడుముక్కలాటతో అమరావతిని నిర్వీర్యం చేశారు

**పురపాలక శాఖ మంత్రి నారాయణ.....**



**తుళ్లూరు మేజర్ న్యూస్** గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరిట అమరావతిని నిర్వీర్యం చేశారని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు సోమవారం మందడం లో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి ఓ ప్రైవేట్ హోటల్ ప్రారంభోత్సవంలో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మూడు ముక్కలాట తో అమరావతిని నాశనం చేసింది అని అన్నారు. 2014 - 19 మధ్య 30 వేల మంది అమరావతిలో పనిచేసారుఅని .తెలిపారు. ప్రస్తుతం అమరావతి నిర్మాణంలో సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు ముందుకు వెళు న్నాంఅనితెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా అన్ని పనులకు టెండర్లు పిలుస్తాంమన్నారు. 360 కిమి మేర అమరావతిలో రోడ్లు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమరావతిలో నిర్మించిన భవనాలు దెబ్బతినలేదని ఐఐటి నిపుణులు నివేదికలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అమరావతిలో హోటల్ ఓపెనింగ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించడం వల్ల ప్రభుత్వానికి జిఎస్టి ద్వారా ఆదాయం వస్తుందిఅని ప్రభుత్వానికి ఆదాయం రావడం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు వీలు ఉంటుందిఅన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి అండగా ఉంటాం: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హోంగార్డు జయదాసు కుటుంబానికి అండగా నిలిచారు. జిల్లాలో హోంగార్డుగా డిప్యూటేషన్ పై ఏపీఎస్పీడీసీఎల్ ఆఫీసులో పనిచేస్తూ జయదాసు అనారోగ్యంతో మృతి చెందారు. మరణించిన హోంగార్డ్ సతీమణి శాంత కుమారికి రూ. 2,28,628 ల చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ కుటుంబ సభ్యులకు అండగా వుంటుందని జిల్లా ఎస్పీ వాటికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తో పాటు ఏ ఆర్ . అడిషనల్ ఎస్పీ హనుమంతు, హోంగార్డ్ ఇంచార్జ్ ఆర్ ఐ వెల్ఫేర్ శ్రీనివాస్ రావు, ఆర్ఎస్ఐ రత్నరాజు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం కొలకలూరులో ప్రశాంతం



**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్ :** సెప్టెంబరు ఏడో తారీఖు నుంచి మొదలైన వినాయక చవితి ఉత్సవాలు 16 సోమవారంతో ముగిశాయి. రూరల్ సర్కిల్ పరిధిలోని గణేష్ నిమజ్జనానికి ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ సి.ఐ.శ్రీనివాసరావు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గణేష్ ఉత్సవాల చివరి రోజున సమస్యాత్మక గ్రామాలైన కొలకలూరు, అంగలకుదురు, సంగం జాగర్లమూడి, కొల్లిపర తదితర గ్రామాలలో తమ సిబ్బంది ద్వారా కట్టుదిట్టమైనటువంటి భద్రతా చర్యలను చేపట్టారు. సమస్యాత్మకమైన మేజర్ పంచాయతీ అయినా కొలకలూరు నందు నిమజ్జనానికి చివరి రోజున వినాయకుని విగ్రహాలు భారి సంఖ్యలో పాల్గోన్నాయి. కొలకలూరు గ్రామం నందు వినాయకుని నిమజ్జనాలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి. రూరల్ సర్కిల్ సి.ఐ. శ్రీనివాసరావు వెంట రూరల్ ఎస్సై ప్రతాప్ కుమార్ ,కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు, తెనాలి త్రీటౌన్ ఎస్.ఐ.కే ప్రకాష్ రావు, మహిళ పోలీసులు,సిబ్బంది పాల్గొని ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సీఐ శ్రీనివాస్ సోమవారం నిమజ్జనానికి గ్రామమందు ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా, అల్లరిముకలపై నిఘా ఉంచి, ప్రధాన కూడలి నందు పోలీస్ బందో బస్తు నిర్వహించి,కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ,ఉత్సవాల కమిటీ వారితో ఎప్పటికప్పుడు జాగ్రత్తలను పాటించేలా చర్యలు చేపట్టారు. మునుపెన్నడూ జరగని విధంగా వినాయకుని నిమజ్జనం కొలకలూరు లో ప్రశాంతంగా ముగిసింది.

# మంగళగిరి రాజకీయ చాణక్యుడు నందం అబద్దయ్య





- **నామినేటేడ్ పదవులలో తొలి ప్రాధాన్యత.**
- **కార్యకర్త నుండి అంచెలంచెలుగా నియోజకవర్గ సమన్వయకర్తగా ఎదిగారు.**
- **టిడిపి అవిర్బవం నుండి నేటి వరకు పార్టీకి అండగా ఉన్నారు.**
- **చేనేత ముద్దు బిడ్డ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు.**
- **విలువలతో కూడిన రాజకీయం నడిపి యువతకు స్పూర్తిదాయకం నిలిచారు.**
- **74 ఏళ్ల వయస్సులోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.**
- **మంగళగిరిలో నారా లోకేష్ కు కుడిభుజంగా పని చేస్తున్నారు.**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** టిడిపి ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ బాట లో నడుస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ కు కుడి భుజంగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలోనూ అండగా నిలిచారు. మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ లుగా పని చేసిన మాజీ మంత్రి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు, మాదాల రాజేంద్ర, పోతినేని శ్రీనివాసరావు, గంజి చిరంజీవిలతో పని చేశారు. ఆదే బాటలో మంత్రి నారా లోకేష్ తో కలసి పని చేస్తున్నారు. క్రమశిక్షణ, పార్టీ విధేయతతో పాత తరం నుండి నేటి తరం నేతలతో కలసిపోయి పని చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో రాజకీయ సుపరిచితుడు, సౌమ్యుడు, వివాదరహితుడైన మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్యకు రాష్ట్ర స్థాయి నామినేటడ్ ఫోస్టులలో తొలి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ వర్గాల నుండి బలంగా వినిపిస్తుంది. నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పలుమార్లు బరిలో నిలిచిన రాజకీయ సమీకరణలతో సీటు లభించలేదు. మంగళగిరి పట్టణానికి చెందిన నందం అబద్దయ్య 1983నుండి టిడిపి కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదిగారు. పాత మంగళగిరి చేనేత సామాజిక వర్గానికి చెందిన నందం అబద్దయ్య 1984 నుండి 1994 వరకు 21 వ వార్డు పార్టీ అధ్యక్షులుగా పని చేశారు. 1999 నుండి మూడేళ్లపాటు మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా పని చేశారు. 2005 లో 24వ వార్డు టిడిపి కౌన్సిలర్ గా గెలుపొందారు. టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా వ్యవహరించారు. మంగళగిరి పట్టణ టిడిపి అధ్యక్షులుగా 2006 నుండి 2014 వరకు పని చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా 2015 నుండి 2021 వరకు పని చేశారు. 2022 నుండి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా కొనసాగుతున్నారు. రాజకీయంగా ఎన్నో ఆటుపోటులను చవిచూసిన నందం అబద్దయ్య 74 ఏళ్ల వయస్సులోనూ విలువలతో కూడిన రాజకీయ విధానాలను అవలంబిస్తూ యువతకు స్పూర్తిదాయకంగా నిలిచారు. తొలితరం నేతకు న్యాయం జరుగుతుందని, పార్టీ శ్రేణులే కాక, రాజకీయ వర్గాలు, నియోజకవర్గ ప్రజలు అభిలాషిస్తున్నారు.

## మిలాద్ ఉన్ నబీ, వేడుకలలో ముస్లిం సోదరులు




**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణంలో, మరియు రూరల్ గ్రామాల్లో, ముస్లిం సోదరులు మీలాద్ ఉన్ నబి 'పండుగను ఆనందొత్సహాలతో, జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్నే కొన్ని ముస్లిం తెగలు ఈద్-ఏ-మిలాద్-ఉన్-నబీగా జరుపుకొంటారు. ఇస్లామిక్ క్యాలెండరు ప్రకారం మూడో నెల రబీ అల్-అవ్వల్ 12వ రోజున ముస్లింలు ఈ పర్వదినాన్ని గుర్తించి వేడుకలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సెప్టెంబరు 15 సాయంత్రం నుంచి ప్రారంభం కాగా సోమవారం సాయంత్రం ముగుస్తుంది. దీంతో జిల్లా వ్యాప్తంగా ముస్లింలు వేడుకలు నిర్వహించడానికి సన్నద్ధమయ్యారు. ఈ సందర్భంగా నూతన దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. అనంతరం ర్యాలీలు, సహపంక్తి భోజనాలు, అన్నదానం చేయడం ఆనవాయితీ.

# మార్క్సిస్ట్ యోధుడు, ఏచూరి కి నివాళులు

**తెనాలి రూరల్ న్యూస్ :** సిపిఎం, కేంద్ర కార్యదర్శి సీతారాం ఏచూరి, మృతి పట్ల రూరల్ గ్రామమైన,కంచర్ల పాలెం.నందు, సీపీఎం తెనాలి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో,ఈ రోజు సాయంత్రం సంతాపం తెలియ జేస్తూ సభ జరిగింది. కోపల్లె సురేష్ అధ్యక్షత వహించిన, ఈ సభలో సీపీఎం తెనాలి ఏరియా కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ, ఏచూరి గారు చిన్న వయస్సు లోనే పురాణాలు వేధాల తో పాటు, మార్క్సిజం కూడా అధ్యయనం చేశారని, అందులో మానవ కళ్యాణం కోసం మార్క్స్ రచనలు ఆయనను ఆకర్షించాయని, ఈ దేశంలో మార్క్సిస్టు పార్టీ కార్యాచరణ పట్ల మరింత ఆకర్షితు లైనారని, ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ లో విద్యా నభ్య సిస్తూ,విద్యార్థి సంఘానికి అఖిలభారత నాయకుడిగా కీలక బాధ్యతలు నిర్వహించారు అని చెప్పారు. చదువులో రాణి స్తూనే ప్రథమ ర్యాంకులో ఉత్తిర్ణుడు గా,సీపీఎం రాజకీయ కార్య క్రమాలు లో చురుకుగా ఉండే వారని చెప్పారు. సీపీఎం లో ఆంధ్ర ప్రాంత నాయకులు మాకినేని బసవపున్నయ్య, పుచ్చల పల్లి సుందరయ్య గారి ప్రభావంతో గొప్ప నాయకుడుగా ఎ దిగారని చెప్పారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్య డు గా, పొలిట్ బ్యూరో సభ్యుడు గా యుక్త వయసు లోనే కీలక బాధ్యతలు నిర్వహించారు అని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి గా సెక్యులరిజం కోసం దేశ ఐక్యత కోసం, విచ్ఛిన్నకర వేర్పాటు శక్తులను ఎదుర్కోటం కోసం కలిసి వచ్చే పార్టీల కోసం కృషి చేశారు అని చెప్పారు. గ్రామీణ ప్రజల మధ్యన ఐక్యత శాంతి యుత సహజీవనం



అవసరం అని చెప్పారు. అందుకోసం పార్టీ పని చేయాలని కోరారు అని చెప్పారు. ఏం.శివ సాంబ రెడ్డి మాట్లాడుతూ సదాచార బ్రాహ్మణ కుటుంబం నుండి వచ్చిన ఏచూరి తన జంధ్యాన్ని యూనివర్శిటీ గోడకు తగిలించారు అని చెప్పారు. ఢిల్లీ లో జరిగిన రైతు పోరాటానికి పరోక్షంగా ఆయన పాత్ర ఉందని చెప్పారు. జి.శారద,సి హెచ్.ప్రభాకర రావు మాట్లాడరు. కార్య క్రమం లో, కె.సీతారామయ్య,సి హెచ్.శేషగిరి రావు,పి.కృష్ణ కె.కృష్ణ,జి.నేతాజీ తది తరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది పిల్లలు పేగు పురుగుల ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నారు

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది పిల్లలు పేగు పురుగుల ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నారు, వారి ఆరోగ్యం, విద్య మరియు మొత్తం శ్రేయస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ ముఖ్యమైన సమస్యను పరిష్కరించడానికి, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరుపుతూ పిల్లలను సామూహికంగా నులిపురుగులను నిర్మూలించడం మరియు వారి భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా కీలకమైన ప్రజారోగ్య కార్యక్రమంగా ఉద్భవించింది.**



**గుంటూరు మెడికల్:** గుంటూరు జిల్లాలో 5,15,820 మంది పిల్లలని నులిపురుగుల నుండి నిర్మూలించడానికి నేటిదినపత్రిక సూర్య ద్వారా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి ప్రజలకి, వైద్య సిబ్బందికి ముఖ్యమైన సూచనలు తెలియజేశారు , అవి తప్పనిసరిగా పాటించి మన పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...



### నులిపురుగుల నివారణ మందులను ఎవరు స్వీకరిస్తారు ?

6-19 ఏళ్లలోపు నమోదు చేసుకున్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రములు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలో, నులిపురుగుల నివారణ కొరకు, ఆల్బెండజోలు 400 యం.జి. మాత్రలు మింగించడం జరుగుతుంది

**అంగన్వాడీ కేంద్రాలు:** 1-5 సంవత్సరాల వయస్సు గల ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తలు అల్బెండజోల్ మాత్రలు వేస్తారు.

బడి బయట పిల్లలు ప్రస్తుతం పాఠశాలలో చేరని వారికి కూడా నులిపురుగుల నివారణ మందులు వేస్తారు.

**సేఫ్ టాబ్లెట్ అడ్మినిస్ట్రేషన్:** నమలడం మరియు మింగడం: పిల్లలను మింగడానికి ముందు టాబ్లెట్ను పూర్తిగా నమలడానికి ప్రోత్సహించండి. మింగడానికి సహాయం చేయడానికి అవసరమైతే నీటిని అందించండి.

### పురుగుల భారాన్ని తగ్గించడం

సామూహిక నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాలు పిల్లలలో పురుగుల ప్రాబల్యాన్ని గణనీయంగా తగ్గిస్తాయని తేలింది, ఇది వారి శారీరక ఆరోగ్యం మరియు పోషకాహార స్థితిలో మెరుగుదలకు దారితీసింది.

**స్వచ్ఛమైన తాగునీరు:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి .

**చిన్నపిల్లలు :** నమలడంలో ఇబ్బంది పడే పిల్లలకు, టాబ్లెట్ను రెండు శుభ్రమైన చెంచాల మధ్య జాగ్రత్తగా చూర్ణం చేసి, దానిని నిర్వహించే ముందు నీటితో కలపండి.

### అభిజ్ఞా వికాసాన్ని పెంపొందించడం

నులిపురుగుల నిర్మూలన వల్ల మెదడుపై పురుగుల యొక్క హానికరమైన ప్రభావాన్ని తొలగించే సామర్థ్యం ఉంది, ఇది పిల్లల అభ్యాస సామర్థ్యాలను మరియు విద్యా పనితీరును మెరుగుపరుస్తుంది.

### పాఠశాల హాజరును ప్రోత్సహించడం

మెరుగైన ఆరోగ్యం తక్కువ పాఠశాలలకు దూరంగా ఉండటానికి దారితీస్తుంది, పిల్లలు వారి విద్యలో నిమగ్నమై వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది.

### ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం

అల్బెండజోల్కు అలెర్జీ అని తెలిసిన పిల్లలకు ఇవ్వకండి తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న పిల్లలు తీవ్రమైన విరేచనాలు లేదా వాంతులు అనుభవిస్తారు. మందులు తీసుకున్న తర్వాత పిల్లవాడు ఏదైనా తీవ్రమైన లేదా దీర్ఘకాలిక దుష్ప్రభావాలను అనుభవిస్తే వైద్య సలహా తీసుకోండి

- 1 నుండి 2 సంవత్సరముల లోపలి పిల్లలకు అర మాత్ర నీళ్ల లో కరిగించి ఇవ్వాలిలిమిగిలిన వయసులో పిల్లలకు చప్పరించి మింగించాలి
- ఈ మాత్రలను మ్రింగించబోయే ముందు, పిల్లల చేత సబ్బుతో హ్యాండ్ వాష్ ప్రక్రియ చేయించాలి
- మధ్యాహ్న భోజనం అయిన గంట తరువాత, పై విధంగా మాత్రమే మాత్రలు మ్రింగించాలి
- ఈ ఆల్బెండజోల్ బిళ్ళలను, ఒకరోజు ముందే, మండల అభివృద్ధి అధికారి చేతుల మీదుగా స్కూల్ టీచర్లకు పంపిణీ చేయడం జరిగింది.
- స్కూలుకు వెళ్ళని పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో మ్రింగించటం జరుగుతుంది
- ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత రెండు గంటల పాటు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, మ్రింగిన మాత్రలు తీసుకున్న పిల్లలను గమనించాలి
- స్కూలు పిల్లల డైరీలలో, ముందుగానే ఈ నులిపురుగుల మాత్రలు మరింగించే కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు సమాచారం తెలియ జేయటం జరిగింది
- 17 వ తారీకురోజున మాత్రలు మింగని, అందుబాటులో లేని వారికి, ఈనెల 25వ తారీఖున జరగబోయే మాప్ అప్ కార్యక్రమంలో పూర్తి చేయటం జరుగుతుంది
- 100% లక్ష్యాన్ని పూర్తి చేయటానికి తల్లిదండ్రులు, ప్రజలు భాగస్వామ్యం కావలసినదిగా ఈ మార్గదర్శకాలను అనుసరించడం ద్వారా మరియు పరస్పర సహకారంతో పని చేయడం ద్వారా, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయవచ్చు, పిల్లలందరి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దోహదపడుతుంది అని ఆమె తెలియజేశారు

# వైద్య సేవలు గ్రామాలకు చేరాలి : వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్:** వైద్య సేవలు పట్టణాలకు పరిమితం కాకుండా గ్రామాలకు చేరాలంటే విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి కోరారు. ఈనెల 15వ తేదీన చిలకలూరిపేట సమీపంలో గల నాగభైరవవారి పాలెంలో కీర్తిశేషులు వడ్లమూడి హరిబాబు జ్ఞాపకార్థం వారి కుమారుడు శివయ్య సౌజన్యంతో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 500 మంది రోగులకు ఒక వైద్యుడు అందుబాటులో ఉండగా, గ్రామీణ ప్రాంతంలో ప్రతి 2000 మందికి కేవలం ఒక వైద్యుడు మాత్రమే ఉన్నారని, ఇలాంటి పరిస్థితులలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, ఉచితంగా వైద్య పరీక్షల నిర్వహించి, వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ మానవత ద్వారా భవిష్యత్తులో నిష్ణాతులైన వైద్యుల బృందంతో వెనుకబడిన గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. మానవత అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నాగభైరవవారి పాలెం మరియు పరిసర గ్రామాల నుండి దాదాపు 300 మంది ప్రజలు ఈ వైద్య శిబిరానికి హాజరై, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు పొందడం ఆనందాన్ని కలిగించిందన్నారు. మానవత కార్యదర్శి కె. నతీష్ ప్రసంగిస్తూ వడ్లమూడి శివయ్య దాతృత్వంతో దాదాపు లక్ష రూపాయలు వెచ్చించి వైద్య శిబిరాన్ని తన స్వగ్రామంలో నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థిక అభివృద్ధితో పాటు శారీరక మానసిక ఆరోగ్య ప్రమాణాలు కూడా మెరుగవడానికి ఇలాంటి వైద్య శిబిరాలు తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, నరసరావుపేటకు



చెందిన 9 మంది పలు విభాగాల నిష్ణాతులు పాల్గొని వైద్య సేవలు అందించారు. డాక్టర్ జి. నాగార్జున, డాక్టర్ నటరాజ్ పి, డాక్టర్ డి. అమర్, డాక్టర్ డి. పద్మజ, డాక్టర్ డి. రాకేష్ బాబు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ గంగాధర్, డాక్టర్ వంశీ లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మానవత డైరెక్టర్స్ ఉప్పల సాంబశివరావు, ఎన్. సాంబశివరావు, వర్రె సుబ్రహ్మణ్యం, గురువారెడ్డి, సిహెచ్. శివాజీ, మేకల రామారావు, ఆనందరావు, సాయి కిరణ్, లక్ష్మీనారాయణ, మండలపు సాంబశివరావు, ఎం. వెంకట్రావు లతో పాటు ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

# మొహమ్మద్ ప్రవక్త మార్గం ఆచరణీయం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీనివాసరావు పేట 1వ లైన్, బ్రాడీపేట 1/17వ లైన్, మంగళ దాస్ నగర్ లో వినాయక చవితి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాధవి ముఖ్యఅతిథిగా విచ్చేసి, అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అన్ని దానాలలో కెల్లా అన్న దానం చాల గొప్పది అని అందుకే అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపం అంటారని అన్నారు. భగవంతుడి సేవలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పదిమంది ఆకలి తీర్చడం నిజంగా ఒక అదృష్టమని, పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. దైవ కార్యక్రమాలతో పాటు సామాజిక సేవ అలవాటు చేసుకోవాలన్నారు.

## గణేష్ నిమజ్జనానికి భారీ బందోబస్తు రూరల్ సర్కిల్ సిఐ శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు

**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్:** రూరల్ సర్కిల్ పరిధిలోని మండల గ్రామాలలో సోమవారం వినాయకుని నిమజ్జ నాలు జరిగాయి రూరల్ మండల పరిధిలోని అంగలకుదురు సంగం జాగర్లమూడి కొలకలూరు మేజర్ గ్రామాలపై రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాసరావు తమ సిబ్బంది ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టారు గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా శాంతిభద్రతలకు విగతం కలగకుండా ఎప్పటికప్పుడు విగ్రహ కమిటీ వారిని సంప్రదిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ అల్లరి ముకలపై నిఘా ఉంచి సమస్యాత్మక గ్రామాలపై పోలీసు కవాతుల నిర్వహించి వినాయకుని నిమజ్జనాలు ఇప్పటివరకు కూడా ప్రశాంతంగా జరిగాయి రూరల్ సీఐ వెంట ఎస్ఐ ప్రతాప్ కుమార్ ఎస్సై కోటేశ్వరరావు ఎస్సై ప్రకాష్ రావు పోలీసులు, ఇతర బలగాలు పాల్గొన్నారు.

## మాదల శ్రీనివాస్ ఇచ్చిన వినతిపత్రంపై ప్రభుత్వ స్పందన..



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అమరావతి జీవధార కొండవీటి వాగు దాని అనుబంధ వాగులకు అభివృద్ధి గ్రావిటీ కాల్వల అవసరంపై అమరావతి రైతు సమీకరణ సమాఖ్య అధ్యక్షులు మాదల శ్రీనివాస్ ఇచ్చిన వినతిపత్రం పై ప్రభుత్వం స్పందించింది. ఈ సందర్భంగా కొండవీటి వాగు కాల్వల అభివృద్ధికి టెండర్లు పిలవాలని నిర్ణయించిన ప్రభుత్వానికి రైతు సమీకరణ సమాఖ్య అధ్యక్షులు మాదల శ్రీనివాసు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల బుడమేరు వరదల నేపథ్యంలో రాజధాని అమరావతి అవసరాలు, ముంపు నివారణకు కొండవీటి వాగు అభివృద్ధి ఆవశ్యకత తో పాటు ఒక పరిశోధన పత్రాన్ని మాదల శ్రీనివాసు ముఖ్యమంత్రికి, మంత్రి లోకేష్ కి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి అందించారు. ఈ నేపథ్యంలో మంత్రి స్పందనపై రైతులు, అమరావతి రాజధాని ప్రాంత ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రవక్త బోధనలు సర్వమానవాళికి ఆదర్శం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సోమవారం మిలాద్ -ఉన్ -నబీ పండగ సందర్భంగా ఆర్అగ్రహారం మొహిద్దీన్ పాలెం నుండి ముస్లిం సోదరులతో కలిసి నిర్వహించిన భారీ నడక ర్యాలీలో ముఖ్య అతిథిగా గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ శాంతి కోసం అల్లా దూతగా వచ్చారని మానవళి మనుగడకు ఆయన స్నేహాన్ని, ఆప్యాయతల్ని, మంచితనాన్ని,సూచించి దైవిక మార్గంలో నడుచుకోవాలని ప్రవక్త ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మీలాద్ - ఉన్ -నబి ప్రవక్త జన్మదిన సందర్భంగా జరుపుకునే గొప్ప పండుగని తెలిపారు. ప్రపంచానికి అల్లా చూపించిన బాట నేటికీ ప్రతి ముస్లిం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సయ్యద్ షా సులేమాన్ షా ఖాదిరి, నూర్ ముస్తఫా షా ఖాదిరి, సమీ ఉజ్జమా సాహెబ్, ఇర్ఫాన్ బాబా, వాజిన్ సాహెబ్, మహమ్మద్ బాబు ఖాన్, కార్పొరేషన్ చైర్మన్ సలీంపఠాన్ జమీర్, షేక్ రఫీ, రబ్బాని, రియాజ్, బాజీ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం తూచ్..!

(మొదటిపేజీ తరువాయి)

ఖాళీ ప్రదేశాలు, మురుగు కాలువలు ప్లాస్టిక్ మయమవుతున్నాయి. ఏ కాలువ వైపు చూసినా ఎక్కువ శాతం ప్లాస్టిక్ తో కూడిన వ్యర్థాలు కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల మురిగి కాలువలు పూడి పోవడానికి ప్లాస్టిక్ ఒక కారణంగా ఉంది. కాలువల్లో పూడిక తీసే సమయంలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, గ్లాసులు ఉంటున్నాయని పేర్కొంటున్నారు.

**విందు, వినోదాల్లో జోరుగా ప్లాస్టిక్ వినియోగం..** పర్యావరణం పై ప్లాస్టిక్ వ్యర్థాలు తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో కూరగాయలు, పండ్లు, టిఫిన్ బండ్లు, సరుకులు, చికెన్, మటన్ ఇలా ఏమి కొనుగోలు చేసినా ప్రజలు ప్లాస్టిక్ సంచులనే వినియోగిస్తున్నారు. ఈ కవర్ల వినియోగంపై నియంత్రణ కనిపించడం లేదు. విందు, వినోదాల్లో కూడా ప్లాస్టిక్ గ్లాసులు, పేపర్ సామాగ్రిని వినియోగిస్తున్నారు. చివరికి కూరలు, ఆహారం, టిఫిన్, కొన్ని రకాల తినుబండారాల ప్యాకింగ్ లో కూడా ప్లాస్టిక్ పేపర్, కవర్లను వాడుతున్నారు. వేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ చేయడం వలన అవి కరిగి ఆహారములో కలిసిపోతూ ప్రాణ సంకటంగా మారుతున్నాయి. కఠినమైన చట్టాలు ఉన్నా వీటిని అమలు చేసి నిషేధిత ప్లాస్టిక్ ను అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. దీంతో ప్లాస్టిక్ వ్యాపారస్తులు మరింతగా రెచ్చిపోతున్నారు. అడిగే వారు లేరు.. అడ్డుకునే దమ్ము ఎవరికీ లేదు అన్నట్లుగా వ్యవహరిస్తూ గత కొన్నేళ్లుగా రూ.కోట్లు గడిస్తున్నారు. ఒక వైపు చట్టాలను అమలు చేస్తూ మరోవైపు ప్రజలను చైతన్య పరిస్తే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని మేధావులు భావిస్తున్నారు.

## జెర్రీ వాగు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి

- నిర్వహణ వ్యయాన్ని అంచనాలు రూపొందిస్తాం
- త్వరలో రైతులకు అందుబాటులోకి




**మాచర్ల మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండల పరిధిలోని రైతులకు సాగు త్రాగునీరు అందించే జెర్రీ వాగు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కేంద్రాన్ని సోమవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పరిశీలించారు. నిర్వహణ సరిగా లేక లిఫ్ట్ ఇరిగేషన్ అటకెక్కిందని రక్షణ కరువై గత ప్రభుత్వ హయాంలో జెర్రి వాగు ప్రాజెక్టుకు సంబంధించి మోటర్లు పలు విద్యుత్ పరికరాలు చోరీకి గురైన విషయాన్ని ఎమ్మెల్యే జూలకంటి దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. గత వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. జెర్రి వాగు లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి నిర్వహణ వ్యయాన్ని అంచనాలు రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. త్వరలోనే రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు సాగు వెల్దుర్తి మండలం గ్రామాల్లో తాగునీరు అందిస్తామన్నారు. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ప్లాంట్ భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో అవసరమైనచోట్ల పంపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతలను ఆదుకుంటామని తెలిపారు.

## లక్కీ డ్రాలో కారు సొంతం చేసుకున్న తుమ్మల మోహనకృష్ణ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని స్థానిక కాకుమాను బజారులోని రామ్ పరివార్ అభయ గణపతి నవరాత్రుల భాగంగా లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవలం రెండు వందల రూపాయల కూపన్ తో సత్తెనపల్లి వాస్తవ్యులు తుమ్మల మోహన్ కృష్ణ కుటుంబ సభ్యులకి సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్ ను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ సందర్భంగా తుమ్ముల మోహన్ కృష్ణ భార్య రాజ్యలక్ష్మి, కుమారుడు పవన్, మహేష్ బాబు, కుమార్తె సాయి హర్షిత రామ్ పరివార్ అభయ గణపతికి చందాగా 50,116 రూపాయలను చెక్కు రూపంలో గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ కొత్త పెద్దన్నకు అందజేశారు. కమిటీ తరపున తుమ్మల మోహన్ కృష్ణ కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## షర్మిలకి ధన్యవాదాలు తెలిపిన గడ్డం పాల్ విజయ కుమార్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డిని నూతన ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల సీనియర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు, సామాజిక కార్యకర్త గడ్డం పాల్ విజయ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి, మాజీ ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ తనను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మొదట నియమించారని పాల్ అన్నారు. అప్పటి నుండి మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వైఎస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో ముగ్గురు అధ్యక్షులు దగ్గర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేసే సదవకాశం రావడం పట్ల పాల్ వారికి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. 2014, 2019, 2024 మూడుసార్లు ఎంఎల్ఏ , ఎంపీ టికెట్ కొరకు తాను ప్రయత్నం చేసానని టికెట్ రాలేదని గడ్డం పాల్ తెలిపారు. ఇటీవల ఏపీసీసీ వైఎస్ షర్మిలా రెడ్డి తన నాయకత్వంలో పనిచేసే అవకాశం ఇస్తూ కమిటీ లోకి తీసుకోవడం పట్ల నూతన ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ కుమార్ షర్మిలా రెడ్డి నీ కలిసి కృత జ్ఞాతాభి వందనాలు తెలిపారు.తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతముగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తనకు అభినందనలు తెలిపిన పలువురు ఏపీసీసీ నాయకులు, ఏఐసీసీ నాయకులకు, వివిధ విభాగాల నాయకులకు నూతన పిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# మహాత్మాగాంధీ కలలను సాకారం చేస్తున్న పవన్

- పంచాయతీ శాఖకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన మహా నాయకుడు జనసేనాని
- పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గ్రామ స్వరాజ్యం సాధించాలంటూ మహాత్మాగాంధీ కన్న కలలను సాకారం చేస్తున్న అభినవ గాంధీ పవన్ కళ్యాణ్ అంటూ జిల్లా జనసేన పార్టీ అధికారం ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పంచాయితీ రాజ్ శాఖామంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 13,326 పంచాయితీ ల్లో గ్రామ సభలు నిర్వహించిన నేపథ్యంలో ప్రపంచ రికార్డ్ యూనియన్ ప్రతినిధులు ఆ శాఖకు సంభందించిన రివార్డ్, మెడల్ ను పవన్ కళ్యాణ్ కు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు తోటలో కూటమి నేతలు పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్న మహాత్మాగాంధీ ఆశయసాధన పవన్ కళ్యాణ్ తో సాధ్యమవుతుందని, ఆ దిశగా పవన్ కళ్యాణ్ తొలి అడుగు వేసారంటూ కొనియాడారు. కొన్ని దశాబ్దాలుగా మసకబారిన గ్రామీనాభివృద్ధిలో పవన్ కళ్యాణ్ వెలుగులు నింపుతున్నారన్నారు. గ్రామ సభల నిర్వహణ ద్వారా గ్రామస్తులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యల్ని పరిష్కరించుకోవటమే కాకుండా అభివృద్ధి పనులను కూడా సమిష్టిగా కలిసి చేసుకోనే అవకాశం ఉంటుందన్నారు. ఒక నిజాయితీ పరుడు, నిబద్ధత కలిగిన నాయకుడు, సమాజం పట్ల బాధ్యత, ప్రజల పట్ల ప్రేమ, దేశం మీద భక్తి ఉన్న నాయకుడుకి అధికారం ఇస్తే పరిపాలన ఎంత అద్భుతంగా పారదర్శకంగా ఉంటుందో పవన్ కళ్యాణ్ పాలనే ప్రత్యక్ష నిదర్శనమని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో ఐరా ఫౌండేషన్ కసుకుర్తి అరుణ, కూటమి నేతలు మాదాసు శేఖర్, వడ్డే సుబ్బారావు, కోలా మల్లి, పూసల శ్రీను, స్టూడియో బాలాజీ, తాడికొండ శ్రీను, నెల్లూరి శ్రీను, టీ సాంబ, బాషా, కుమార స్వామి, బాలస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మీలాదుల్ నబి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో మీలాదుల్ నబి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు హాజరై మాట్లాడుతూ మానవులంతా ఒకటేనని ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ భావం, శాంతి భావన కలిగి ఉండాలని ప్రవక్త మహమ్మద్ బోధించారని అన్నారు. హింసకు వ్యతిరేకంగా, శాంతిని బోధిస్తూ ప్రవక్త రాళ్ల దెబ్బలు భరించారని చెప్పారు. స్త్రీలను గౌరవించాలని స్త్రీల హక్కుల కోసం అందరూ పాటుపడాలని ప్రవక్త బోధించారని చెబుతూ వ్యభిచారం, మద్యపానం తదితర దురలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. పేద ధనిక వ్యత్యాసాలు కుల, మత వ్యత్యాసాలు వీడి మానవులు సోదరుల వలే కలిసిమెలగాలన్న ప్రవక్త బోధ సర్వమానవాళికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పఠాన్ షమీంఖాన్ తెలుగుదేశం పార్టీ నాయకులు సౌదగర్ జానీ భాష, షేక్ ఖాసిం, దస్తగిరి, చికెన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడిలో డెక్కన్ టీ దుకాణం పారంభోత్సవం




**కారంపూడి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కారంపూడి మండలం స్థానిక ఆదినారాయణ కాలనీలో డెక్కన్ టి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టి దుకాణ యజమాని రామావత్ రాజా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన డెక్కన్ టీ దుకాణాన్ని కారంపూడి పట్టణం, ఆది నారాయణ కాలనీలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని, మావద్ద అన్ని రకముల ఫ్లేవర్స్ అందుబాటులో ఉన్నాయని, కారంపూడి ప్రజలు డెక్కన్ టీ నీ ఆదరించి,ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో స్నేహితులు, బంధువులు, కారంపూడి ప్రజలు పాల్గొన్నారు.

## రేవతికి అభినందనలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారం అందుకున్న రేవతి""కి పలువురు అభినందనలు తెలిపారు. ఆదివారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూఢిల్లీ శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన సభలో సాహితీవేత్తలు ముఖ్యఅతిథిగా కత్తి వెంకటేశ్వర్లు ఝాన్సీ లక్ష్మీబాయి మనమరాలు శాంతి భాయ్, నాగరాజు కే నాగేశ్వరరావు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ రాజ్ కుమార్ ఏ నాగరాజు చేతుల మీదగా అమృతపూడి రేవతికి ఘనంగా పూల మాలలు దృశ్యాలవులతో సత్కరించి నంది పురస్కార పత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో వినుకొండకు చెందిన జాషువా కవి పుట్టిన గడ్డపై పుట్టిన అమృతపుడి రేవతి మహిళగా కవిత్రిగా సాహితీ, సామాజిక సేవా రంగాలలో విశిష్టమైన కృషి చేసినందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తు న్నామని తెలిపారు. నంది పురస్కారం అందుకున్న రేవతికి వినుకొండ పట్టణానికి చెందిన కమలా రామ్ అమృతపూడి విజయరాజు రవీంద్రబాబు మంద వెంకట్రావు ప్రముఖులు రాజకీయ నాయకులు న్యాయ వాదులు కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.

# ‘హంజా అలీ’ భవిష్యత్తులో మరిన్ని విజయాలు పొందాలి

- బహూకరణ కార్యక్రమంలో డాక్టర్ షమ సుల్తాన




**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్**

నేటి సమాజానికి మంచి మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా తీసి అందరి మన్ననాలు పొందుతున్న హంజా ఆలీ నా సోదరుడు కావడం చాలా గర్వకారణంగా ఉందని హోప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్ పిఎస్) ఉమెన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ షమ సుల్తాన సోమవారం అన్నారు. హంజా అలీ భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీసి మరిన్ని విజయాల పొందాలని ఆకాంక్షిస్తూ.. హోప్ విన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో స్థానిక ఐటిసి వెల్కమ్ హోటల్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ షమ సుల్తాన ‘పేక మేడలు’ చిత్రం ఎడిటర్ అండ్ స్క్రీన్ ప్లే రైటర్ అయిన హంజా ఆలీకి ‘అప్రిసియేషన్’ అవార్డు ఇచ్చి శాలువా మెమెంటాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ షమ సుల్తాన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఒక లక్ష్యం దిశగా పని చేయాలని, ఆ దిశగా పని చేయడం వలన విజయం వర్తిస్తుందనడానికి నా సోదరుడైన హంజా అలీ నిదర్శనమని అన్నారు. మద్యపానం వ్యసనానికి గురై తమ కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరుగుతున్న వాళ్లకు ‘ఐ ఓపెనర్’గా పేకమేడలు సినిమా నిలుస్తుందని పేర్కొన్నారు. హంజా అలీ..భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సినిమాలు తీసి మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షమ సుల్తాన కుటుంబ సభ్యులు, హంజా అలీ కుటుంబ సభ్యులు, హోప్ విన్ హాస్పిటల్స్ సభ్యులు, సినిమా రంగ అభిమానులు పాల్గొన్నారు.

## కష్టవేణి డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా..




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఈనెల 18న ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. జన్ ప్యాక్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు తమ బయోడేటాతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో 9866929567, 9502728949 నెంబర్లను సంప్రదించండని ఆయన సూచించారు.

## జిల్లా కార్యాలయం, కమ్మ హాస్టల్‌లో కోడెల వర్ధంతి వేడుకలు..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట టీడీపీ జిల్లా కార్యాలయంలో, కమ్మ హాస్టల్ పార్టీ నాయకులు కోడెల శివప్రసాదరావు వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడెల చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు సౌరయ్య, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, వాసిరెడ్డి రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## కోడెల స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నాం : ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో కీ.శే డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు 5 వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డా?చదలవాడ అరవిందబాబుతో పాటు పార్టీ శ్రేణులు మాజీ మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, వేములపల్లి వెంకట నరసయ్య, కపిలవాయి విజయ కుమార్ తదితరులు కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ ఎంతోమంది జన్మించి మరణించారని కానీ కోడెల అలా కాకుండా పల్నాడును అభివృద్ధి పథంలో ముందుంచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన జ్ఞాపకాలను స్మరించుకునేలా కోడెల స్మృతి వనాన్ని నరసరావుపేటలో ఏర్పాటు చేస్తున్నామని అందుకు సంబంధించిన అనుమతులు కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చారని త్వరలోనే స్మృతి వనం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

## జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారంపూడి విద్యార్థి ఎంపిక



**కారంపూడి, మేజర్ న్యూస్ :** బాపట్ల జిల్లా, జె.పంగులూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ కే.హెచ్.ఓ.- కే హెచ్ ఓ.బాల బాలికల రాష్ట్ర జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా కారంపూడి బ్రాహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9 వ తరగతి చదుతున్న రెయిన్ పాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ ఖోఖో బాలుర జట్టుకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన రెయిన్ పాల్ ఈనెల 16 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు బాపట్ల జిల్లా జె పంగులూరు లో శిక్షణ పొంది, అనంతరం సెప్టెంబర్ 28 తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జార్కండ్ రాష్ట్రం లో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు స్వర్ణరాజు, శ్రీనివాసరావులు తెలియజేశారు. రెయిన్ పాల్‌కు పాఠశాల విద్యాకమిటి చైర్మన్ బాలునాయక్, పాఠశాల పూర్వవిద్యార్థి కమిటీ అధ్యక్షులు మోదీన్‌షా, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం అందుకున్న వేములు రాంబాబు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ ఇంద్రజాల కళాకారుడు వేముల రాంబాబుకి తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం లభించింది. ఆదివారం విజయవాడ బాలోత్సవ భవన్ లో జరిగిన కాళోజి తెలుగు వెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలుగు వెలుగు సాహితీ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నంది పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ఏపీ తెలుగు భాషా సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, నాసా శాస్త్రవేత్త చందు సాంబశివరావు చేతుల మీదుగా ఈ నంది పురస్కారాన్ని అందుకున్నారు. 1000 కి పైగా మ్యాజిక్ మాట్లాడే బొమ్మ ప్రదర్శనలు ఇచ్చి ఇంద్రజాల కళా రంగంలో ప్రత్యేక నైపుణ్యం సాధించిన వేముల రాంబాబుకి నంది పురస్కారంతో పాటు జ్ఞాపిక ప్రశంసా పత్రం తో ఘనంగా సత్కరించారు. తనలో ఉన్న కళ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అనేకమంది మందిని అలరిస్తూ ముఖ్యంగా మాట్లాడే బొమ్మ తో వివిధ రకాల విన్యాసాలు వినూత్న కార్యక్రమాలతో ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపుతో ముందుకు సాగుతున్న రాంబాబుకి నంది పురస్కారం రావడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో భాషా సంయుక్త రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల విద్యావేత్తలు రచయితలు కవులు సామాజికవేతలు కళాకారులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి.. కోడ్ రెపో కంపెనీ సీఈఓ సులేమాన్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించుటకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, చిలకలూరిపేట ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం కోడ్ రెపో సీఈవో సులేమాన్ కోరారు. పట్టణంలోని సాంబశివ నగర్ ఉన్నత స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొని బాలింతలు, పసిపిల్లలకు పాలిచ్చుటకు ఏర్పాటు చేసిన గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయికిరణ్ మరియు సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు. ఈ సందర్భంగా న్యాయవాది మాదాసు భాను ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన వసతులు ఉండేవి కావని రాను రాను ప్రభుత్వాలు ఆరోగ్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సదుపాయాలు మెరుగుపరిచారని అన్నారు. డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ బాలింతలు పాలిచ్చు గదిని ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించిన కోడ్ రెప్ సీఈవో ఎన్నారై సులేమాన్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోతుల వెంకట్, ప్రసాద్, సులేమాన్ సోదరుడు ఆర్కిటెక్ట్ జబ్బార్, సాధిక్, బాజీ, షరీఫ్ హాస్పటల్ సిబ్బంది, ఆశ వర్కర్లు, రోగులు పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపుకు కూటమి ప్రభుత్వ ప్రత్యేక చర్యలపై హర్షం

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఏపీలోనూ చెరువులు, వరద కాలువల్లో ఆక్రమణల తొలగింపునకు తెలంగాణలోని హైడ్రా తరహాలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేయడాన్ని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి స్వాగతించారు. ఆక్రమణల ఫలితంగానే విజయవాడలో వరద భీవత్సవం సృష్టించిందని, భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి విపత్తులు జరగకుండా ప్రత్యేక చట్టం అవసరమని, కూటమి ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవడం శుభపరిణామన్నారు.

**ఐదేళ్ల వైసీపీ పాలనలో కొనసాగిన ఆక్రమణల పర్వం..**

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకుల ఆక్రమణల పర్వం కొనసాగిందని బాలాజి వెల్లడించారు. . అసైన్‌మెంట్ భూములు, స్థలాలు, కుంటలను ఆక్రమించిన నేతలు.. ప్రైవేటు భూములపై కన్నేశారని, వారి స్థలాలను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్వహించిన ప్రజాసమస్యల వేదికలో సైతం అత్యధికంగా వైసీపీ నాయకుల ఆక్రమణలపైనే ఫిర్యాదు అందటం గమనార్హమన్నారు. రెవెన్యూ, గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు గుట్టుచప్పుడు కాకుండా సాగించారని వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో కాల్వలను ఆక్రమించి కట్టడాలు నిర్మించారని, పల్లెల్లో సాగునీటి కాల్వలు, చెరువులను ధ్వంసం చేసి ఆక్రమించుకున్నారని వెల్లడించారు. ఆక్రమణలను తొలగించని పక్షంలో భవిష్యత్తులో పలు విపత్తులు సంబవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**స్పందించకుంటే పెనువిపత్...**

కూటమి ప్రభుత్వం వెనువెంటనే స్పందించి ఆక్రమణల తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల భావితరాలకు వరద ముప్పు భయం లేకుండా ఉంటుందన్నారు. వాగులు, కాల్వలు ఆక్రమించిన వారిని గుర్తించి ఇందులో పేదలకు చెందిన నిర్మాణాల విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాకే తొలగించేలా చర్యలు తీసుకోనున్నారని పేర్కొన్నారు. సరైన సమయంలో కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని, ప్రస్తుతం స్పందించకుంటే భవిష్యత్తులో పెను విపత్తులు సంబవించే అవకాశం ఉందన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న గద్దె అనంతలక్ష్మి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రముఖ సాహితీవేత్త ఆర్వీఆర్ కాలేజీ అధ్యాపకురాలు, ప్రధానోపాధ్యాయిని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మికి శనివారం వీ.ఆర్.రావు సిద్ధార్థ కళాశాల, విజయవాడలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రాస్పరిటీస్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ వారి నిర్వహణలో, అధ్యక్షులు డాక్టర్ బి.రమేష్ ఆధ్వర్యంలో శ్రీ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉత్తమ అధ్యాపకులకు 2023-24 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి బెస్ట్ టీచర్ ఎడ్యుకేటర్ ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షా నిర్వహణ డైరెక్టర్ డి.దేవేందర్ రెడ్డి ,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, డీన్ ఫ్యాకల్టీ ఎడ్యుకేషన్ ఇన్ నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ స్వరూప, కృష్ణ యూనివర్సిటీ ఎస్వీఎమ్వైచ్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి. శైలజ, ఆర్వీ ఆర్ ఆర్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ఎం.రవి కుమార్, వైవీరావు సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ శేష శ్రీ, గవర్నమెంట్ డైట్ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ ఎంవీజి ఆంజనేయులు మరియు వివిధ విద్యా సంస్థల అధినేతలు, వివిధ విభాగాల అధ్యాపకులు, మరియు ఎడ్యుకేషనల్ స్కాలర్స్ పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ అధ్యాపక అవార్డ్ అందుకున్న సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ ఎంపీ శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కనుమూరి రాజ్యలక్ష్మి ని అభినందించారు.

## ఘనంగా కోడెల వర్ధంతి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో దివంగత నేత కోడెల శివప్రసాద రావు 5వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. వర్ధంతి సందర్భంగా పట్టణంలో స్థానిక 11వ వార్డులో నంద మూరి తారక రామారావు, కోడెల శివప్రసాద రావు విగ్ర హాల ఆవిష్కరణ. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనసేన నేత సయ్యద్ జీలని, కోడెల శివరాం, నల్లపాటి రాము. రంగిశెట్టి రామకృష్ణ. వల్లెపు నాగేశ్వరావు, గొట్టిపాటి జానార్ధన్ బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారసాలలో వైభవంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గంలోని యడ్లపాడు మండలంలోని కారసాల గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధుడు నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకొని సోమవారం రాత్రి నిమజ్జనానికి శోభాయాత్రగా బయలుదేరాడు. శోభాయాత్రలో చిలకలూరిపేట సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, సింగాజిత్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా టెంకాయ కొట్టి శోభయాత్ర అనంతరం సింగ్ అజిత్ కుమార్ ను గ్రామస్తులు ట్రాక్టర్ ఎక్కించి ఆయన ఆయన స్వహస్తాలతో వాహనాన్ని నడిపారు. విగ్రహంతో పాటు గ్రామ మస్తులు,డప్పుల చప్పుడు డిజె శబ్దాల మధ్య చిన్నారులు యువకులు, నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు.జయ జయ ధ్వానాల మధ్య గ్రామ వీధులు వినాయక నిమజ్జన శోభాయాత్రతో పులకించిపోయాయి. గణేశాయ, గణపతి పప్పా మోరియా, మంగళ మూర్తి మోరియా, జైబోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ భక్తి పరవశంతో భక్తులు గణనాధునికి ఘనమైన వీడ్కోలు పలికారు. కారసాల గ్రామ వాసులతోపాటు సమీపం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పిల్లలు పెద్దలు యువకులు సాంప్రదాయ దుస్తులు తలకు కాషాయ దుస్తులు ధరించి నృత్యాలతో నిమజ్జన శోభ యాత్రలో కనిపించారు. గ్రామస్తులుఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగ్ జిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అజిత్ కుమార్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడికి నిర్వహించిన పూజలు ఫలించి ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలన్నారు.గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి చేసుకునే పండుగ కు ఆహ్వానించడం పట్ల ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు నిమజ్జనానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



**గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిడిపి నాయకులు సింగ్ అజిత్ కుమార్**

## రిసెప్షన్ వేడుకలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మద్దిరాల విశ్వనాథం కుమార్తె రిసెప్షన్ వేడుకలో సోమవారం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకలో వైసీపీ నాయకులు సాతులూరి కోటి, రావూరి దాసు, అప్పాపురం గోపి, దేవినేని శంకర రావు, పెదవల్లి చినబాబు, కక్కర శ్రీను, గాలిబ్ షా, భక్షు, మస్తాన్ రావు, కట్టా నాగేశ్వరావు, పెన్నా సాంబశివరావు, తియ్యగూరఅంజి రెడ్డి, జజ్జర రవి, సాతులూరి రవి తదితరులున్నారు.

## నేడు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ప్రారంభం : ఎం.డి.ఓ.

మాచవరం, మేజర్ న్యూస్ : మాచవరం మండలంలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛత ఈ సేవా మండలం అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎం.డి.ఓ. ప్రసాద్, ఈ. ఓ. ఆర్. డి. డి వెంగళరావులు తెలిపారు. ఈనెల 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛభారత్ దివాస్ సెలబ్రేషన్ నిర్వహించి గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించడానికి మంగళవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఏ తేదీల్లో ఏ కార్యక్రమాలు నిర్వహణ చేయాలో తెలియజేయడం జరుగుతుం దన్నారు. పక్షోత్సవాలను, ఆయా గ్రామాల్లో నిర్వహించాలని అని తెలియజేశారు.

## వరికపూడిసెలను పూర్తి చేయాలి



వినుకొండ, మేజర్ న్యూస్ : వరికపూడిశల ప్రాజెక్టును తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశం నందు ఏ మారుతి వరప్రసాద్ డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్పి ప్రభు త్వం హయాంలో అటవీ శాఖ పర్యావరణ వన్య ప్రాణుల సంరక్షణ శాఖల నుంచి అనుమతులు లభించినప్పటికీ వెల్దుర్తి మండలంలో మొదటి ఫేసులో సుమారు 24వేల ఎకరాలు సాగుకై అనుమతులు లభించినప్ప టికీ మొత్తం ప్రాజెక్ట్ అయ్యే 3,500కోట్లలో 1600 కోట్లు కేటాయిం చమని అఖిలపక్షాలు వరికపూడిశల సాధన కమిటీ డిమాండ్ చేసినప్పటికీ విడుదల చేయలేదు కనీసం అడవిలో పనులు ప్రారంభానికయ్యే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి 18 కోట్లు కేటాయించగా రైతుల పొలాలలో ఎన్నికల గెలుపు కొరకై అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పనులు ప్రారంభించడం సోచనీయం. 18వ తేదీ మంత్రిమండలి సమావేశాలు జరుగుతున్న కారణంగా వెంటనే నిధులు కేటాయించాలని ఏజెండాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో సిపిఐ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ .మారుతి వరప్రసాద్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె హనుమంత రెడ్డి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడుగు విజయ్ ,ఆమ్ ఆద్మీ పార్టీ రూబెన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కోడెల సేవలు మరువలేనివి : మక్కెన



వినుకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు పల్నాటి గడ్డపై తిరుగులేని ప్రజానాయకుడుగా ఎదిగిన కీ.శే. కోడెల శివప్రసాద్ 5వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జున రావుతో పాటు టిడిపి నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణంలో ఎంఎల్ఏ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో కోడెల శివప్రసాద్ ఐదో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు ,టిడిపి నాయకులు పాల్గొని వారికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. మక్కెన మల్లికార్జున మాట్లాడుతూ కోడేల శివప్రసాద్ రాష్ట్రం దేశం గర్వించదగ్గ నాయకుడని వారు అన్ని శాఖల్లో పని చేశారని చివరగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవ్యాంధ్ర తొలి స్పీకర్ గా చేసిన ఘనత వారికే దక్కుతుందని వారి హయాంలో ఆంధ్రప్రదేశ్ ఎంతగానో అభివృద్ధి చెందిందని అలాగే భవిష్యత్తులో వారిని ఆదర్శంగా తీసుకొని మన నియోజకవర్గంలో కూడా జీ.వీ ఆంజనేయులు , ఎంపీ వినుకొండ నీ అభివృద్ధి పథంలో నడుపుతారని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవింద నాయక్ రోడ్డ వీరాంజనేయరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, పత్తి పూర్ణచంద్రరావు, పెసల వెంకటనారాయణ, వజ్రాల కృష్ణారెడ్డి, సోమేపల్లి శ్రీనివాసరావు, సౌదాగర్ జానీ భాష, భత్తుల గోవిందరాజులు,ఆళ్ల మన్నయ్య, గట్టుపల్లి శ్రీనివాసరావు, బారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, చికెన్ బాబు దస్తగిరి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మూడు గంటలకే మూసివేసిన దవాఖాన




పెదకూరపాడు, మేజర్ న్యూస్ : పెదకూరపాడు మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకే మూసివేసినట్లు స్థానిక ప్రజలు రోగులు తెలిపారు. వివిధ రోగాల బారిన పడ్డ ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేసరికి తలుపు మూసివేసి ఉండడంతో వెనుతిరిగి వెళ్ళిపోయామని తెలిపారు. డాక్టర్ల సమయపాలన చేయడం లేదని సకాలంలో ఉండడం లేదని ఒకరు వచ్చి మరొక సంతకాలు చేసుకొని వెళ్తున్నారని ఆరోపణలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వినిపిస్తున్నాయి. ప్రథమ చికిత్స కోసం అత్యవసర సమయంలో వచ్చే ప్రజలకు రోగులకు 75తాళ్లూరు పిహెచ్సి సమయపాలన లేకుండా ఉంటుందని సిబ్బంది కూడా నిర్లక్ష్య వైఖరిలో ఉన్నారని రోగులపై మండిపడుతూ వెళ్లిపోనంటూ గంభీరంగా మాట్లాడుతున్నారని ప్రజలు తెలిపారు. ఈ విషయమై డిఎంహెచ్వో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

# కోడెలకు ఘనంగా నివాళులర్పించిన చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ శ్రేణులు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి నవ్యాంధ్రప్రదేశ్ మొట్టమొదటి స్పీకర్ కోడెల శివ ప్రసాద్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం స్థానిక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారికి అల్పాహారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాల పాటు పల్నాటి రాజకీయాలలో, సంప్రదాయ రాజకీయ వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసి ప్రజా ప్రతినిధి అంటే ఎలా ఉండాలో ప్రజలతో ఎలా వ్యవహరించాలో ప్రాక్టికల్‌గా ప్రపంచానికి తెలియజేసిన మూడు అక్షరాల సంచలనమే కోడెల అన్నారు. ప్రజా జీవితంలో చేసిన సేవలను వారు సాధించిన విజయాలను గూర్చి వివరించడం జరిగింది చిలకలూరిపేట నియోజ వర్గంలో కోడెలకి ఉన్న అనుబంధాన్ని పలువురు సీనియర్ నేతలు గుర్తు చేసుకున్నారు, పల్నాటి పులి కోడెల ఈ జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో , తెళ్ళ సుబ్బారావు, పఠాన్ సమద్ ఖాన్, కోడెల చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వీరయ్య, మద్దుమల రవి, గుర్రం నాగ పూర్ణచంద్రరావు, బేరింగ్ మౌలాలి మద్దిబోయిన శివ, జంగా వినాయకరావు, మురుకొండ మల్లి బాబు, తోట బ్రహ్మ స్వాములు, రత్న రెడ్డి,సీత రామిరెడ్డి, షేక్ అజారుద్దీన్, పిల్లి కోటేశ్వరరావు, మండవ వెంకట్రావు, బాలాజీ సింగ, గంట్లపల్లి మాణిక్యారావు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా బిల్డర్ శివ పుట్టినరోజు వేడుకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



నగరానికి చెందిన ప్రముఖ బిల్డర్ చెన్నంశెట్టి శివ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషుల నడుమ భారీ కేక్ ను శివ కట్ చేసారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చిన్న స్థాయి నుండి కష్టం, శ్రమను నమ్ముకుని పట్టుదలతో నేడు నగరంలో అత్యుత్తమ బిల్డర్ గా ఎదగటం చాలా గొప్ప విషయమన్నారు. అనతికాలంలోనే ఈ ఘనతను సాధించటం చాలా కష్టసాధ్యమైన విషయమని, తనతోపాటు చుట్టుపక్కల ఉండే వారు అభివృద్ధి లోకి రావాలని ఆలోచించే గొప్పవ్యక్తి శివ అని కొనియాడారు. భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఈడే మురళీకృష్ణ, దేగల ప్రభాకర్, మహ్మద్ బుజ్జి, చందు సాంబశివరావు, ఆకుల సాంబశివరావు, అమ్మిశెట్టి వాసు, వద్రానం మార్కండేయబాబు, ఇక్కుర్తి మల్లికార్జున రావు, ఇక్కుర్తి శ్రీనివాసరావు,రామాయణం రామాంజనేయులు, పేరం నగేష్, తోట సాంబశివరావు, చందూ డిల్లిబాబు, తుమాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్ బాలాజీ, అంకిరెడ్డి సాంబశివరావు, జానకిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ రాజనీతిజ్ఞులు సీతారాం ఏచూరి

## ఎంపీ-లావుశ్రీకృష్ణదేవరాయలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు ఉండాలని సైద్ధాంతిక సిద్ధాంతాలతో పోరాడిన దేశం గర్వించ దగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడు, ప్రజా పోరాట యోధులు, మార్క్సిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరిని కోల్పోవడం బాధాకరమని లోక్ సభ సభ్యులు, తెలుగుదేశం పార్టీ లోక్ సభాపక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ సోమవారం గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో విద్యార్థి యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై రాజకీయాలలో ప్రవేశించి, అంచెలంచలుగా ఎదిగి తెలుగు వాడైనా సీతారాం ఏచూరి కేరళ, బెంగాల్ రాష్ట్రాలను అధిగమించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కు జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నిక కాబడటం గొప్ప విషయం అన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ భారతదేశంలో లౌకికవాదం, ఫెడరలిజం, ప్రజాస్వామ్య విలువల కోసం ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ పోరాటం సీతారాం ఏచూరి నిర్వహించారన్నారు. కుల, మత, ప్రాంతీయ ఉన్మాదాలకు వ్యతిరేకంగా రాష్ట్రాల హక్కుల కోసం పోరాడిన మహనీయులన్నారు. 2004 లో యూపీఏ ప్రభుత్వ స్థాపన, ఇటీవల ఇండియా కూటమి ఏర్పాట్లలో క్రియాశీలత పాత్ర పోషించారన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జె.డి. శీలం ప్రసంగిస్తూ సీతారాం ఏచూరితో కలిసి రాజ్యసభలో 11 సంవత్సరాల పాటు రాజకీయ, ఆర్థిక,సామాజిక విషయాలపై చర్చించుకునే వారమన్నారు. 2004 కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపాధి హామీ హక్కు, విద్యహక్కు, సమాచార హక్కు, అటవీ హక్కు లాంటి చట్టాల రూపకల్పనలో సీతారాం ఏచూరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ వామపక్షాల ఐక్యత కోసం కృషి చేస్తూనే దళిత, గిరిజన, బలహీన వర్గాల హక్కులను కాపాడటంలో అగ్రభాగాన ఉండేవారన్నారు. సీతారాం ఏచూరి మరణానంతరం కుటుంబ సభ్యులు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు శరీర దానం చేయడం ద్వారా మంచి సాంప్రదాయాన్ని ప్రోత్సహించారన్నారు. శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ 1977 నుండి 2024 మధ్య భారత రాజకీయాలలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ వామపక్ష పార్టీలు వారి భావజాలాలలో , ఆచరణలో పునరాలోచన చేసుకోవాలని, వామపక్షాల ఐక్యత పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ శాసన సభ్యులు లింగం శెట్టి ఈశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్ శర్మ , నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, చరిత్ర సంఘ అధ్యక్షులు ప్రొఫెసర్ శామ్యూల్ , ఎల్ఐసి యూనియన్ నేత సురేష్, చావ శివాజీ, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ . నారాయణరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజా గాయకులు పివి .రమణ సీతారాం ఏచూరి జీవిత విశేషాలపై ఆలపించిన పాట సభికులను ఆలోచింపజేసింది.


## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..

భారతీయ జనతా పార్టీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమం పై "వాజపేయి భవన్"గుంటూరు జిల్లా కార్యాల యంలో ధార్మిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సమావేశం జరిగింది, రాష్ట్ర అధ్యక్షురాల దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు విధి విధానాల్ని పార్టీ కార్యకర్తలు, ధార్మిక సంఘాల, బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘాల ప్రతినిధులకు వివరించారు, సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని అత్యధిక స్థాయిలో పెంచుతూ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు, సాధారణ సభ్యత్వం నుండి, క్రియాశీలక సభ్యత్వం వరకు అత్యధిక సంఖ్యలో చేసి లక్ష్యాన్ని సాధించాలన్నారు, సమావేశంలో రాష్ట్ర నాయకులు జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ ధార్మిక విభాగం నుండి ప్రతి జిల్లా నుండి కూడా పదివేల సంఖ్య తగ్గకుండా సాధారణ సభ్యత్వాన్ని చేయాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా వంద మందిని సాధారణ సభ్యులుగా చేర్చాలన్నారు, తద్వారా క్రియాశీలక సభ్యత్వాన్ని ఎక్కువగా పొందవచ్చని అన్నారు, సమావేశంలో నాయకులు టి. అనంతచార్యులు, వెలగలేటి గంగాధర్, పి.రంగవల్లి, ధార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ప్రతాప ప్రసాద్, ఏలూరి లక్ష్మీ, డాక్టర్ స్రవంతి, పొన్నపల్లి సోమశేఖర్, అంకరాజు నరసింహామూర్తి మరియు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నుండి వచ్చిన బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘాల ముఖ్య నాయకులు హాజరయ్యారు.








| COMPANY NAMES | OFFERS | SALARY (LPA) | COMPANY NAMES | OFFERS | SALARY (LPA) | COMPANY NAMES | OFFERS | SALARY (LPA) |
|---|---|---|---|---|---|---|---|---|
| accenture | 108 | 4.6/6.5 | Tech Mahindra | 25 | 3.25 | Neebal | 9 | 4.5 |
| SAVANTIS | 141 | 3.5 | L&T Infotech | 18 | 4.0 | Deloitte. | 11 | 4.5/5.0 |
| HCL | 61 | 4.25 | HEXAWARE | 16 | 4/6 | Clarivate | 3 | 8.10 |
| tcs | 52 | 3.35/7 | ITC Limited | 10 | 4.2 | IBM | 2 | 7.25 |
| amdocs | 33 | 5.3 | ICICI Bank | 26 | 3.83 | PEPSICO | 2 | 5.6 |
| vodafone | 23 | 4.5 | UST | 18 | 4.25 | synopsys | 1 | 8.0 |
| cognizant | 57 | 4.0 | Prolifics | 9 | 4.0 | epam | 1 | 12.0 |



